## రూరల్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా
# కలిసిన అంతిరెడ్డి రాజిరెడ్డి



ప్రజాజ్యోతి, నిజామాబాద్ సిటీ: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన అంతిరెడ్డి రాజిరెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను ఆయన క్యాంప్ ఆఫీస్ లో కలిసి సన్మానించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

నిజామాబాద్

శనివారం12 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03


## పార్టీ విశ్వసనీయతకే..
# పట్టం









# నూడా చైర్మెన్ గా కేశ వేణు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :

కాంగ్రెస్ పార్టీ పట్ల నా అంకితభావానికి, విశ్వసనీయతకు ప్రతిఫలంగా నిజామాబాదు నగర అభివృద్ధి సంస్థ (నూడా) చైర్మన్ గా కేశ వేణు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అది నుంచి పార్టీ కోసం పని చేసి అంచలంచాలుగా నగర అధ్యక్షుడు గా ఎదిగిన కేశ వేణు కు నూడా పదవి దక్కడం విశేషం. ఈ సందర్బంగా కేశ వేణు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, నా నియామకానికి కృషి చేసి సహకరించిన పెద్దలు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, పెద్దలు మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారు పెద్దలు షబ్బీర్ అలీ కి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, మాజీ పార్లమెంట్ సభ్యులు పెద్దలు మధు యాష్కీ కి, ప్రభుత్వ సలహాదారు వెము నరేందర్ రెడ్డి కి, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి రుణ పడి ఉంటానని తెలిపారు.నాకు ఎల్లపుడు సహకరించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడుతున్న నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ భవన్ లో సంబరాలు

నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు కు నుడా చైర్మన్ గా నియమించడం పై హర్ష వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం నియామక ఉత్తర్వ్యాలు అందుకున్న నేపథ్యంలో డీసీసీ కార్యాలయంలో కార్యకర్తలు బాణా సం చా కాల్చి మిఠాయి లు పంచుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క్ అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి జిల్లా సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు





# కందకుర్తి లో దుర్గామాత వద్ద మహాయజ్ఞం



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో దుర్గామాత వద్ద శుక్రవారం రోజున మహాయజ్ఞం నిర్వహించారు. దుర్గామాత ను వివిధ రూపాలలో కొలుస్తూ వివిధ అలంకరణలు చేపట్టారు. మహాయజ్ఞం కార్యక్రమాన్ని వేద పండితులు మరియు మంత్రోచ్చారణ ల మధ్య నిర్వహించారు. దుర్గామాత విగ్రహం ప్రతిష్టించిన నుండి అమ్మవారిని వివిధ రూపాలలో కొలుస్తూ పూజలు నిర్వహించారు. దేవి మాతకు ప్రొద్దున సాయంత్రం సమయంలో పలు రకాల పూజలు నిర్వహించి వివిధ రకాల ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు, మాలధారణ స్వాములు మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సీపీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ప్రజలందరికి విజయ దశమి పండుగ సందర్బంగా పోలీస్ శాఖ తరఫున పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. దుష్ట శక్తుల పై విజయానికి సంకేతముగా జరుపుకునే ఈ పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయాలని, ఈ సంవత్సరకాలంలో వారి వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషములతో కాలం గడపాలని కోరారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో శాంతి భద్రతలకు, మత విద్వాంసాలకు తావు ఇవ్వకుండా అందరు సహకరించాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా సోదర స్వభావముతో మెలగాలని అన్నారు.

# నుడా చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలసిన సాటాపూర్ గ్రామస్తులు



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):** శుక్రవారం రోజున నుడా చైర్మన్ గా నియమింపబడ్డ కేశ వేణు ను సాటాపూర్ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుర్మా సంఘం మండల అధ్యక్షులు సాయిలు, రాజు, జి సాయిలు, భూమేష్, ప్రేమ్ కుమార్, అనీల్, తదితరులు పాల్గొన్నారు .

# కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంజి రోడ్ లో గల కన్యకా పరమేశ్వరి దేవి మాత ఆలయం లో మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో నిజామాబాద్ అర్బన్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు. పాడి పంటలు పండి రైతన్నలు సంతోషంతో గడపాలని దేవి మాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండ వీర శేఖర్ గుప్తా, కసుభ సంపత్ కుమార్ గుప్తా, గరిపల్లి ప్రవీణ్ కుమార్ గుప్తా, మహంకాళి విజయ్ కుమార్ గుప్తా, పెండ్యాల వాసు గుప్తా పాల్తి రవికుమార్ గుప్త, పార్శి రాఘవేందర్ గుప్తా,అర్వ పల్లి పురుషోత్తం గుప్తా, బచ్చు పురుషోత్తం గుప్తా, కాలభైరవ శ్రీనివాసు గుప్తా, బ్రాహ్మండ్లపల్లి బాల్ దాస్ గుప్తా,బొందుగుల రవికుమార్ గుప్తా, పద్మ శ్రీనివాస్ గుప్తా తదితర వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు







# 18న జరిగే రైతు సదస్సును విజయవంతం చేయండి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**
: వ్యవసాయ అనుబంధ రంగాలు , వాటి అభివృద్ధి అనే అంశంపై అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీలం రామచంద్రయ్య భవన్ లో రైతు సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎన్ ఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేల్పుర్ భూమయ్య మాట్లాడినాడు. ఈ సందర్భంగా వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కి పడుతుందని అన్నారు . వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్న నిధులు అరకొరగా మాత్రమే ఉన్నాయని అన్నారు , పుట్టెడు కష్టాలతో అప్పులు సైతం చేసి పంటలు పండిస్తున్న రైతులకు కనీసం మద్దతు ధరలు రావడంలేదని, కనీసం స్వామినాథ సూచనల వెలుగులో %జ%2ం 50% ధరలు ఇవ్వాలని భూమయ్య అన్నారు. వ్యవసాయంతో పాటు గొర్రెలు మేకలు చాపల పెంపకం దర్లకు తదితర రైతులకు ప్రభుత్వ ప్రోత్సహాలు తగ్గుతున్నాయని వారందరికీ సబ్సిడీతో కూడిన రుణాలు అందించి ఆ రైతులను కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సదస్సుకు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీ. కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతారని అన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగ్గు ఎర్రన్న, కృష్ణ గౌడ్, బి. సాయిలు , సహాయ కార్యదర్శి అగ్గు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

## పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశంలి మీద ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఆసక్తి గల యువతకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిసే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 19 వ తేదీ సాయంత్రంలోగా కమీషనరేటు పోలీస్ కార్యాలయంలోని ఎన్. ఐ. బి ఇన్సెపెక్టర్ కి లేదా పోలీస్ పి. ఆర్. ఓ కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు. 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని, కమీషనరేటు స్థాయిలో ఎంపిక అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి రాష్ట్ర డి. జి. పి ఆఫీస్, హైదరాబాద్ కు పంపించడం జరగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9440001827 నెంబర్ కు సంప్రదించాలన్నారు.



# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

## - బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందినమండలంలోని పడగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గొడికె రమేశ్ భార్య రజితకు రూ. 2లక్షల ప్రమాద బీమా చెక్కును ప్రశాంత్ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వంకలిగిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి అండగా నిలువాలనే ఉద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీమా సౌకర్యం కల్పించారన్నారు. రాష్ట్రం లో 60లక్షల పైచిలుకు మంది సభ్యత్వం తీసుకున్నారని, వారందరికీ బీమా వర్తింపజేసేందుకు పార్టీ దాదాపుగా. 11 కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. బాల్కొండ నియోజకవర్గం లో సుమారు 50 వేల మందికార్యకర్తలు సభ్యత్వం కలిగి ఉన్నారని, ఇప్పటి వరకు 45కుపైగా బాధిత కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నాగధర్ రెడ్డి, జిల్లా నాయకులు రాములు, పడగల్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి,



నాయకులు రాజకుమార్, మాజీ ఎంపీటీసీ శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ




**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**రేంజల మండల ప్రజలందరికీ విజయ దశమి పండుగ సందర్భంగా పోలీస్ శాఖ తరుపున రెంజల్ ఎస్ఐ సాయన్న శు భాకాంక్షలు తెలిపారు. చెడు శక్తులపై విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ పండుగను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఐక్యత సమగ్రతల కోసం కృషి చెయ్యాలని మండల పరిధిలోని శాంతి భద్రతలకు మత విధ్వంసాలకు తావు లేకుండా అందరూ కలిసి ఉండాలన్నారు. ఎల్లప్పుడూ ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా సోదరభావంతో మెలగాలని అన్నారు.

# అమ్మవారి మండపాలను దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పలు డివిజన్లలో గల అమ్మవారి మండపాలను శు క్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని మాల ధరించే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతుండటం సంతోషకరమని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అభిలాషించారు. అదేవిధంగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది రోజుల నవరాత్రి పూజలో పాల్గొంటూ ఉపవాస దీక్ష చేపడుతున్నారని, దేశ ప్రజల సుభిక్షత కోసం అమ్మవారిని సేవిస్తూ హిందూ మతాన్ని కాపాడటంలో ఆయన ప్రమేయం విశేషమని పేర్కొన్నారు. మోడీ మహాయోగి, అమ్మవారి ఉపాసకులుగా ఉన్నారని, వారి నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో ముందుకు సాగుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మండప నిర్వాహకులు, బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.



# శిలాపలకాన్ని ఆవిష్కరించిన ఆవిష్కరించిన రాములు మహారాజ్



**నిజామాబాద్ ప్రతినిధి:** నందిపేట మండలంలో పురాతన మందిరాలు అయిన శ్రీ ముత్యాలమ్మ, శ్రీ చిలుకల చిన్నమ్మ, శ్రీ పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణంలో సహకరించిన దాతల పేర్లతో కూడిన శిలాఫలకాలను కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ రాములు మహారాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఆలయ పునర్నిర్మాణంలో సహకరించిన దాతలందరికీ మహారాజు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్, అక్టోబర్ 11 : విజయ దశమి వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకుశు భాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలుసవ ంకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవనాలు వెళ్లదీయాలని అభిలషించారు.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నియోజకవర్గ ప్రజలకు నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను ఒక్కోచోట ఒక్కో విధంగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దసరా రోజున పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం ఎంతో గొప్ప సంప్రదాయమని తెలిపారు.



# దుర్గామాతను దర్శించుకున్న మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్



**ప్రజాజ్యోతినిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దయతో నిజామాబాద్ అర్బన్ ప్రజలు సుఖశాంతులతో ఉండలని కోరారు. అదేవిధంగా పాడి పంటలు సంవృద్ధిగా పండి రైతన్నలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జేటి నర్సయ్య, ఎనగందుల మురళీ, సిరిగాద ధర్మపురి,పులగం హన్మాండ్లు, ధికొండ యాదగిరి,ఎస్ ఆర్ సత్యపాల్, బిల్లా మహేష్,కుసుకుంట్ల భాస్కర్,జిడ్డు సత్యాపాల్, ధరమ్ విర్,టివి రవి,భిమర్తి రవి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విశ్వసనీయతకే పట్టం















